క్లుప్తంగా

జగ్గన్నగూడాన్ని జీపీగా ఏర్పాటు చేయాలి



ములుగు రూరల్: మండలంలోని జగ్గన్నగూడెం గ్రామాన్ని నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల భిక్షపతిగౌడ్ అన్నారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన గ్రామమైన జగ్గన్నగూడెం సర్వాపూర్ పంచాయతీకి సుమారు 3 కిలో మీటర్ల దూరంలో ఉందన్నారు. అర్హతలు కలిగిన గ్రామాన్ని జీపీగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగ్గన్నగూడెంను పంచాయతీగా ఏర్పాటు చేసే వరకు దశల వారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గుమ్మడి సాంబయ్య, స్వామి, ఏకబాబు, తదితరులు పాల్గొన్నారు.

మాలమహానాడు జిల్లా సెక్రటరీగా నర్సింగరావు

ఏటూరునాగారం: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం తెలంగాణ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పసుపుల రా మ్మూర్తి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చే శారు. అనంతరం తెలంగాణ మాలమహా నా డు జిల్లా సెక్రటరీగా మాదరి నర్సింగరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రామ్మూర్తి తెలి పా రు. కార్యక్రమానికి రాజమల్ల సుకుమార్, మా దరి రాంబాబు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



ఏటూరునాగారం: పౌష్టికాహారం తీసుకుంటేనే పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉంటుందని సర్పంచ్ దేవేందర్ అన్నారు. మండల పరిధిలోని శివాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్, టీచర్లు పాల్గొన్నారు.

వాహనాన్ని పట్టుకున్న పోలీసులు



వెంకటాపురం(కె): అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని స్థానిక పోలీసులు పట్టుకున్నారు. శనివారం మండలపరిధిలోని వేప చెట్టు సెంటర్లో ఎస్సై తిరుపతిరావు తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలో అర్ధరాత్రి చర్ల మండలం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా వస్తున్న పశువులను వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

తేనెటీగల దాడిలో పలువురికి గాయాలు



ములుగు రూరల్: మండలంలోని మహ్మద్‌గౌస్ పల్లికి చెందిన పలువురు శనివారం వ్యవసాయ పనులకు వెళ్లగా వారిపై తేనెటీగలు దాడి చేశాయి. వారిని ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ గాయపడిన వారిని ఆస్పత్రిలో పరామర్శించారు. ఆయన వెంట ఎంపీటీసీ శ్రీనివాస్, రాందాస్, తదితరులు ఉన్నారు.

ఉపాధి పనులపై పరిశీలన

చిట్యాల: మండలంలోని చల్లగరిగ, జూకల్ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ రామయ్య, ఏపీఓ హలీం, ఎస్ఆర్‌బీ ప్రసాద్ శనివారం పరిశీలించారు. సమాంతర సామాజిక తనిఖీలలో భాగంగా అక్కడి కూలీలతో వారు మాట్లాడారు. శనివారం నుంచి పని వేతనం రూ.272 పెరిగిందని పేర్కొన్నారు. జాతీయ ఉపాధి హామీ చట్టం గురించి కూలీలకు అవగాహన కల్పించారు. వేసవి కాలంలో కూలీలు పని చేస్తున్న సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, మేట్‌లు, కూలీలు పాల్గొన్నారు.

‘పది’ పరీక్షలకు ఏర్పాట్లు



ఎస్ఎస్‌తాడ్వాయి: ఇన్విజిలేటర్లతో మాట్లాడుతున్న సూపరింటెండెంట్ కాంతారావు

ఎస్ఎస్‌తాడ్వాయి : పదోతరగతి పరీక్షలకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఈనెల 3 నుంచి 11 వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్ష కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు చేశారు. నార్లాపూర్‌లోని జెడ్పీ పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని సౌకర్యాల లేమితో ఈసారి మేడారంలోని గిరిజన ఆశ్రమ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు మార్చారు. మేడారంలోని ఇంగ్లీష్ మీడియం పరీక్ష కేంద్రంలో మేడారం పాఠశాలతో పాటు, నార్లాపూర్, ఊరట్టం, కొడిశాల పాఠశాలలోని 115 మంది విద్యార్థులు, మండల కేంద్రంలోని ఇందిరాగనర్ జెడ్పీ పాఠశాల పరీక్ష కేంద్రంలో ఇందిరానగర్, తాడ్వాయి గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, కాటాపూర్, బీరెల్లి పాఠశాలల్లోని 150 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి సాంబయ్య తెలిపారు.పరీక్ష కేంద్రాల్లో మాస్ కాపీయింగ్ జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలకు ఏర్పాట్లు చేశారు.

వెంకటాపురం(కె) : స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల, చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఈ నెల 3 నుంచి నిర్వహించే వార్షిక పరీక్షలకు మండల పరిధిలోని ఆలుబాక జిల్లా పరిషత్ పాఠశాల, కస్తూర్బాగాంధీ పాఠశాల, లక్ష్మినగరం బాలుర ఆశ్రమ పాఠశాల, చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల, బారతి విద్యానికేతన్‌కు చెందిన 284 మంది పరీక్షకు హాజరు కానున్నారు.

మంగపేట: పదోతరగతి వార్షిక పరీక్షల నిర్వాహణకు మూడు పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల ఇన్‌చార్జ్ ఎంఈఓ రాజేష్‌కుమార్ తెలిపారు. మండలంలోని 12 పాఠశాలల్లో చదివే 404 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయా పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు కోసం ఎస్సై తాహెర్‌బాబా, తహసీల్దార్ శ్రీనివాసులుకు ముందస్తు సమాచారం ఇచ్చామన్నారు. పరీక్షా సమయానికి అరగంట ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.



వెంకటాపురం(కె): పరీక్ష కేంద్రంలో హాల్‌టికెట్ నంబర్లు వేస్తున్న అధికారులు

సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



సమ్మక్క గద్దె వద్ద పూజలు చేస్తున్న నాయకులు

ఎస్ఎస్‌తాడ్వాయి: జిల్లా కేంద్రంలో లీల గార్డెన్‌లో బీజేపీ పార్టీ బూత్ కమిటీల సమ్మేళనం విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మల్లెల రాంబాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం ఆయన పార్టీ నాయకులతో సమ్మక్క–సారలమ్మలను దర్శించుకుని పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ పరిధిలోని బూత్ కమిటీల సభ్యులతో సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమ్మేళనానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, జాతీయ నాయకులు బన్సల్, గరికపాటి మోహన్‌రావులు హాజరవుతున్నారన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా హనుమంతరెడ్డి, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు చందా మహేష్, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మాదారి శ్రీకాంత్, బీ జేవైఎం జిల్లా నాయకులు స్వామి, మండల ఉపాధ్యక్షుడు శ్రీను, గిరిజన మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, పాల్గొన్నారు.

మహిళా సాధికారతే బీజేపీ లక్ష్యం



అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన బీజేపీ మహిళా నాయకులు

ములుగు రూరల్: మహిళా సాధికారతే బీజేపీ లక్ష్యమని తమిళనాడు మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కృష్ణశాంతి అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర క్రిష్ణవేణి నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలు, సబ్ సెంటర్లను సందర్శించారు.విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులను కేటాయించిందని అన్నారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ మంజులరెడ్డి, స్వాతి, మహాలక్ష్మీ, సమ్మక్క, సంధ్య, రమాదేవి, సంగీత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పోలీసుల తనిఖీ



వెంకటాపురం(కె): వాహన తనిఖీలు చేపడుతున్న ఎస్సై తిరుపతిరావు



వాజేడు: ప్రయాణికులను ప్రశ్నిస్తున్న పేరూరు ఎస్సై హరీష్

వెంకటాపురం(కె): మండల పరిధిలోని చొక్కాల గ్రామ సమీపంలో శనివారం ముమ్మరంగా వాహన తనిఖీలను స్థానిక ఎస్సై తిరుపతిరావు ఆధ్వర్యంలో పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్ల, వాజేడు మండలాల నుంచి వచ్చి వెళ్లే వాహనాలను తనిఖీలు చేపట్టారు. అనుమానిత వ్యక్తులు తారసపడితే వారి నుంచి పూర్తిస్థాయి సమాచారాన్ని సేకరించి పంపిస్తున్నారు. కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

వాజేడు: జాతీయ రహదారిపై శనివారం పోలీసులు ముమ్మర తనిఖీలను నిర్వహించారు. మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి వద్ద ఎస్సై రేఖ అశోక్, కడేకల్ వద్ద పేరూరు ఎస్సై రుద్రారపు హరీష్ సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసులతో కలిసి వాహన తనిఖీలను నిర్వహించారు. చత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణాకు, తెలంగాణా నుంచి చత్తీస్‌గఢ్‌కు వచ్చి వెళ్లే ప్రతీ వాహనాన్ని ఆపి సోదాలు చేశారు. ప్రయాణికులను ప్రశ్నించడంతో పాటు వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీలోని నాయకులను, ప్రజాప్రతినిధులను పోలీసులు అప్రమత్తం చేసినట్లు తెలిసింది.

అసాంఘిక శక్తులపై అప్రమత్తంగా ఉండాలి

వెంకటాపురం(కె): అసాంఘిక శక్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ శివ ప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని సూరవీడు సమీపంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ శివ ప్రసాద్ మాట్లాడుతూ వెంకటాపురం వాజేడు మండలాల్లో మావోయిస్టు పార్టీ యాక్షన్ టీమ్ సభ్యులు తిరుగుతున్నారనే పక్కా సమాచారం మేరకు యాక్షన్ టీమ్ సభ్యుల ఫొటోలతో కూడిన పోస్టర్ల ప్రజలకు చూపిస్తు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో టార్గెట్‌లో ఉన్న వారిని అప్రమత్తం చేసినట్లు తెలిపారు. డ్రోన్ కెమెరాలతో చత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించమన్నారు. పోస్టర్లలో ఉన్న యాక్షన్ టీమ్‌సభ్యులు కనబడితే తక్షణమే వారి సమాచారాన్ని పోటీసులకు అందించాలని కోరారు. సీఐ 8712670114, వెంకటాపురం ఎస్సై 8712670098, వాజేడు ఎస్సై 8712670096, పేరూరు ఎస్సై 8712670094 కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.



వెంకటాపురం(కె): పోస్టర్లు చూపిస్తూ తనిఖీలు చేస్తున్న పోలీసులు

ఇళ్ల రెగ్యులరైజేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలి

మంగపేట: ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని అదే స్థలంలో ఇండ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న వారు ఇంటిని రెగ్యులరైజేషన్ చేసుకునేందుకు ఈనెల 30 వరకు మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2020 జూన్ 02 నాటి వరకు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఇల్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న వారికి ప్రభుత్వం అసైన్‌మెంటు ద్వారా (రెగ్యులరైజేషన్) చేస్తుందన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలి



ఏటూరునాగారం: ప్రైవేటు పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులకు 25 శాతం సీట్లను కేటాయించాలని ఉచిత విద్యావైద్యం సాధన సమితి ఉత్తర తెలంగాణ ఇన్‌చార్జ్ కరుణాకర్ అన్నారు. శనివారం సమితి ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా జోహార్‌నగర్‌లో ప్రారంభించిన పాదయాత్ర మండలంలోని చెన్నబోయిన పల్లికి శనివారం చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రవేటు భాగస్వామ్య పాఠశాల్లో నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమితి జాతీయ అధ్యక్షులు కిన్నెర సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠకు స్థలం కేటాయించాలి



ఏటూరునాగారం: మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠించేందుకు స్థలం కేటాయించాలని కోరుతూ రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. అందజేసిన వారిలో రజక సంఘం ములుగు జిల్లా కన్వీనర్ పర్వతాల లాలయ్య, ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, ముక్కెర లాలయ్య భిక్షపతి తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

మల్హర్: మండలంలోని తాడిచర్లకు చెందిన కారుపాకల కొమురమ్మకు రూ.34,000 విలువ చేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరైంది. ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్యలు లబ్ధిదారుడికి శనివారం అందించారు. వారి వెంట తాడిచర్ల గ్రామశాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య, ఆకుల శ్రీనివాస్, ఇందారపు ప్రభాకర్, దుర్గాప్రసాద్, మేనం సతీష్, పుప్పాల రాజు, యూత్ అధ్యక్షుడు మేనం శ్రీనివాస్ ఉన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



ములుగు రూరల్ : సాంబయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సీతక్క



మంగపేట : బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న నాగరమేష్

ములుగు రూరల్: మండలంలోని రాయినిగూడెం, జగ్గన్నగూడెం గ్రామాలకు చెందిన తవిటి సాంబయ్య, లక్ష్మయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సీతక్క పరామర్శించారు. శనివారం సాంబయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె వెంట కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, భగవాన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఎండి చాంద్‌పాషా, పీఏసీఎస్ చైర్మన్ సత్తిరెడ్డి, సర్పంచ్‌అహ్మద్‌పాషా, ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

మంగపేట: మండలంలోని రమణక్కపేటలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రావుల బతకయ్య కుటుంబానికి శ్రీ రామకృష్ణ సేవాట్రస్టు చైర్మన్ బాడిష నాగరమేష్ శనివారం రూ.3 వేల నగదును అందచేశారు. మృతుని దశదినకర్మ ఖర్చులకు గాను నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు. వారివెంట ట్రస్టు వైస్ చైర్మన్ బాడిష నవీన్, సభ్యులు ఆదినారాయణ, రమేష్, ప్రవీణ్, వెంకట్, నాగరాజు, నాగేంద్రకుమార్, మహేష్, వీరస్వామి, తదితరులు ఉన్నారు.

పేపర్ లీకేజీపై నిరాహార దీక్ష

ఏటూరునాగారం: గ్రూప్ 1 పేపర్ లీకేజీపై నిరుద్యోగులకు భరోసాగా బీఎస్పీ మండల అధ్యక్షులు ఎంపెల్లి రాజు ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద శనివారం బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు నిరాహారదీక్షకు శనిగరపు నరేష్ కుమార్ హాజరై మాట్లాడుతూ చిత్తశుద్ధి లేని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రభుత్వ నాయకులతో కుమ్మకై తెలంగాణలో 30 లక్షల నిరుద్యోగుల జీవితాలను అంధకారంలో నెట్టివేసిందన్నారు. కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పులిసె బాలకృష్ణ, ఆటో యూనియన్ అధ్యక్షులు కిరణ్, ములుగు జిల్లా ఇంచార్జ్ బొట్ల కార్తీక్, ములుగు అసెంబ్లీ ఉపాధ్యక్షులు సలీం, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి జై భీమ్ రామ్మోహన్, ములుగు అసెంబ్లీ మాజీ ఇంచార్జీ మహేష్ గౌడ్, బరిగేలా వినోద్, జిల్లా కన్వీనర్ వావిలాల కిషోర్, మండల కన్వీనర్ డీ.సాగర్, పాల్గొన్నారు.

గుడిసెవాసులకు పట్టాలివ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న సూడి క్రిష్ణారెడ్డి

ములుగు రూరల్(గోవిందరావుపేట): ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలు అందించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి క్రిష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పస్రా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో పేదరికం పెరిగిపోతుందని అన్నారు. నిత్యావసర వస్తుల ధరలు పెంచి నిరుపేద ప్రజల నిడ్డివిరుస్తుందని అన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్య ఉద్యమాలకు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి, బీరెడ్డి సాంబశివ, తీగల ఆదిరెడ్డి, చిట్టిబాబు, రాజేష్, నాగరాజు, పోషాలు, మురళి, రమేష్, రాజేశ్వరి, కవిత, పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ చెల్లించాలి

ఏటూరునాగారం: 2016 నుంచి పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ ను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ తునికాకు బోనస్ సొమ్ములు లబ్ధిదారుల ఖాతాల్లో జయ చేసేందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, నాయకులు ఎండీ.ఆజాద్, సాంబశివ, రత్నం రాజేందర్, రాములు, చిట్టిబాబు, అగిరెడ్డి, రఘుపతి, రాజేష్, చిన్న, చిరంజీవి, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రవికుమార్

సీఎం కేసీఆర్, మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

ఏటూరునాగారం: తెలంగాణ ప్రభుతం సీఆర్టీలకు 12 నెలల జీతం మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద సీఆర్‌టీల సంఘం వ్యవస్థాపకులు ధరమ్‌సోత్ రాజు, జిల్లా అధ్యక్షుడు కొండ రామయ్య ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి సత్యవతి రాథోడు చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీడబ్ల్యూ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పోదెం కృష్ణప్రసాద్, జిల్లా అధ్యక్షులు నల్లబోయిన కోటయ్య, ములుగు ప్రధాన కార్యదర్శి జబ్బ రవి, మండల అధ్యక్షులు అన్నవరం వెంకటేశ్వర్లు, గట్టిపల్లి శ్రీను, రాములు, జుమ్మలాల్, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

- జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి

భూపాలపల్లి రూరల్: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధిలో ముందుంచాలని జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని అన్నారు. శనివారం జెడ్పీ కార్యాలయంలో శ్రీహర్షిణి అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ స్థాయీ సంఘాల సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు అభివృద్ధిపై ప్రజాప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో వడగళ్ల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎకరానికి రూ.10వేల చొప్పున పరిహారం ప్రకటించారని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలకేంద్రాల్లో వైద్యాధికారి అందుబాటులో ఉండాలన్నారు. అటవీ సంపదను, వన్య ప్రాణులను కాపాడే చర్యలు తీసుకోవాలన్నారు. అటవీ జంతువులను వేటాడేవారిపై కఠినంగా వ్యవహరించాలని ఫారెస్టు అధికారులను సూచించారు. సమావేశాల్లో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కల్లెపు శోభ, జెడ్పీటీసీలు పులి తిరుపతి రెడ్డి, జొరుక సదయ్య, గొర్రె సాగర్, జెడ్పీ సీఈఓ రఘువరన్, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, అటవీ, మత్స్య, పశు సంవర్ధక, క్రీడా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయాలి



భూపాలపల్లి రూరల్: దళిత శక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో మే 6న హైద్రాబాద్‌లో నిర్వహించే స్వరాజ్య పాదయాత్ర ముగింపు మహాసభను విజయవంతం చేయాలని దళిత్ శక్తి ప్రోగ్రాం జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని పెయింటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాసభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. విశారదన్ మహారాజ్ 30 మంది బృందం సభ్యులతో 2022 నుంచి మార్చి15న నాగర్ కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి పట్టణం నుంచి పాద యాత్రను ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల మీదుగా కాలినడక చేస్తూ 2023 మే నెలలో హైదరాబాద్‌కు పాదయాత్ర చేరుకుంటుందన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి పెయింటర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాజమొగిలి, సంఘం ప్రధాక కార్యదర్శి కొ త్తూరి రవీందర్, నాయకులు రఘు, రమేష్ ,ఎస్.కె పాషా ,ప్రధాన కార్యదర్శి విజయ్, కోశాధికారి సంపత్, గుండ్ల ఓంకార్, ప్రమోద్ పాల్గొన్నారు.

నర్సరీల్లో మొక్కలను సంరక్షించాలి



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఆంజనేయులు

మహాముత్తారం: నర్సరీల్లోని మొక్కలను సంరక్షించే బాధ్యత సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులపై ఉంటుందని ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. శనివారం మండలంలోని యామన్‌పల్లి, మాదారం, జీలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వననర్సరీలను ఆయన పరిశీలించారు. అనంతరం విత్తనాలు మొలకెత్తక ఖాళీగా ఉన్న బ్యాగులను గుర్తించి అట్టి బ్యాగుల్లో విత్తనాలను నాటాలని సూచించారు. నర్సరీల్లో మొక్కలు సరిగాలేని పక్షంలో పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఎంపీడీఓ వెంట పంచాయతీ అధికారి శ్రీనివాస్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.